క్లుప్తంగా

చికిత్స పొందుతున్న మహిళ మృతి

ఎల్కతుర్తి: అత్త, మామ, ఆడబిడ్డల వేధింపుల తాళలేక ఓ మహిళ గండిమందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. ఈ సంఘటన భీమదేవరపల్లి మండలం రత్నగిరిలో చోటు చేసుకుంది. వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. రత్నగిరి గ్రామానికి చెందిన గుంపెల్లి విజయలక్ష్మి (31) అత్త, మామ, ఆడబిడ్డల వేధింపులు తాళలేక ఈనెల 14వ తేదీన గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన భర్త, చుట్టుపక్కల వారు చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి గురువారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి తండ్రి లింగమూర్తి ఫిర్యాదు మేరకు మామ నాగేంద్రం, అత్త ఉపేంద్ర, ఆడబిడ్డలు కవిత, ఉషారాణిలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతురాలికు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



ఎల్కతుర్తి: రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని దీ విశాల సహకార సంఘం ఆవరణంలో రైతులు శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సకార సంఘంలో 268 మంది సభ్యులకు రూ. కోటి 81 లక్షలు రుణమాఫీ అయినట్లు సింగిల్‌విండో చైర్మన్ రవీందర్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులు సీఎం కేసీఆర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పరామర్శించిన ఎంపీపీ



శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన జూనియర్ లైన్‌మెన్ తడక రాజు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభంపై నుంచి పడి ఆసుపత్రిలో చికిత్స పొందారు. కాగా శుక్రవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి, ఎంపీటీసీలు మంగమ్మరవి, ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నందం, నాయకులు రవీందర్, మల్లయ్య, సదయ్య, రాజేందర్, అశోక్, రమేష్, కిరణ్, తిరుపతి, శంకరాచారి, సంతోష్ తదితరులు ఉన్నారు.

'చల్లా' తోనే అభివృద్ధి



ఆత్మకూరు: ఎమ్మెల్యే ధర్మారెడ్డితోనే మండల అభివృద్ధి జరుగుతుందని వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మరుగుదొడ్లు తదితర సౌకర్యాల కల్పన కోసం రూ.5 లక్షలతో నిర్మించనున్న పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే ధర్మారెడ్డి గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వంగాల భగవాన్ రెడ్డి. పట్టణ అధ్యక్షుడు పాపని రవీందర్, కోఆప్షన్ సభ్యుడు అంకూస్, ఏఎంసీ డైరెక్టర్ బాషబోయిన పైడి, రైతుసమితి కోఆర్డినేటర్ బాషబోయిన సాగర్, సదానందం, రాజ్‌కుమార్, మహేందర్‌రెడ్డి, కోర్నెల్ పాల్గొన్నారు.

విమర్శిస్తే సహించం..



ఆత్మకూరు: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను విమర్శించే స్థాయి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికు లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సుకుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. మంద కృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు సభ్యుడిగా గెలిచిన రేవంత్‌రెడ్డి ఒక్కరోజు కూడా ఎస్సీ వర్గీకరణ గురించి మాట్లాడలేదన్నారు. నాయకులు పరికి నవీన్, మాదాసి అనీల్, పెరుమాండ్ల నాగన్న, పరికి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీకి ఘన నివాళి

పరకాల: నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అమరధామంలో శుక్రవారం నిర్వహించారు. చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీను, కౌన్సిలర్స్ మడికొండ సంపత్‌కుమార్, సంతోష్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సాహసవీరుడు సర్దార్ పాపన్నగౌడ్



ఎల్కతుర్తి : సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని జరుపుకుంటున్న గౌడసంఘం నాయకులు



కమలాపూర్ : కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఆత్మకూరు : వేడుకల్లో గౌడసంఘం నాయకులు



ఐనవోలు : పూలమాల వేస్తున్న నాయికులు

ఎల్కతుర్తి: తెలంగాణ పల్లెల్లోని అట్టడుగు వర్గాలపై జరుగుతున్న దాడులను, మొగలాయిలను ఎదురించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన సహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడసంఘం, సర్వాయి పాపన్న మోకుదెబ్బ నాయకులు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 373 జయంతిని గౌడసంఘం నాయకులు శుక్రవారం భీమదేవరపల్లి మండలంతో పాటు ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొడిశాల సమ్మయ్య గౌడ్, కుర్ర సాంబమూర్తి, పుట్ట ప్రమీల ప్రతాప్‌గౌడ్, గొడిశాల రవిగౌడ్, వెంకన్నగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, ప్రభాకర్‌గౌడ్, సురేష్‌గౌడ్, వీరస్వామిగౌడ్, విక్రమ్‌గౌడ్, ప్రదీప్‌గౌడ్, రమేష్‌గౌడ్, అరవింద్‌గౌడ్, రజనీకర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఐనవోలు: మండలంలోని నందనం గ్రామంలో సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతిని గీత కార్మికులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర సురేందర్, ఉపాధ్యక్షుడు దొనికెన యాదగిరి, జిల్లా నాయకులు మండల సత్యం, తాళ్లపెల్లి అంజయ్య, ముంజ వెంకటేశ్వర్లు, దొనికెన అశోక్, బుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. పాపన్నగౌడ్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో జరిగిన ఉత్సవాల్లో ఎస్సై ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, గౌడసంఘం నాయకులు పాగాకుల సంతోష్‌గౌడ్, పడాల భాస్కర్, బూర కిషోర్ పెద్దాపూర్‌లో తెలంగాణ గౌడసంఘం జిల్లా అధ్యక్షుడు గండు రాము, జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు, ఎంపీపీ మార్క సుమలతరజనీకర్, కటాక్ష పూర్‌లో సర్పంచ్ యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

కమలాపూర్: పాపన్నగౌడ్ 373వ జయంతిని గౌడ సంఘం, మోకుదెబ్బ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఉప్పల్‌లో సర్వాయి పాపన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి గుర్రం సురేష్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు పబ్బు సుభాష్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమాండ్ల పరుశురాములుగౌడ్, సీనియర్ నాయకులు రమేష్‌గౌడ్, భిక్షపతి, డాక్టర్ సాంబయ్య, రాజయ్య, శ్రీనివాస్, రాజు, రవి, రమేష్, రంజిత్, సతీష్, కుమారస్వామి, భూపాల్, పుల్లయ్య, రాజ్‌కుమార్, దేవేందర్, కృష్ణమూర్తిగౌడ్‌లతోపాటు పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

'సఖి' సేవలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న సఖి కేంద్ర ప్రతినిధి వినీల

ధర్మసాగర్: ఆపదలో ఉన్న మహిళలు సఖి కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సఖి వన్‌స్టాప్ కేంద్రం కేస్ వర్కర్స్ వినీల, కరుణ సూచించారు. మండలంలోని పెద్దపెండ్యాలలో శుక్రవారం సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి వన్ స్టాఫ్ సెంటర్ కొనసాగుతుందన్నారు. విడిపోయే భార్యాభర్తలకు కౌన్సెలింగ్ ద్వారా ఒకటిచేయడం, వరకట్న, లైంగిక వేధింపులు, ఆడపిల్ల వద్దనే కారణంగా గర్భవిచ్ఛిత్తి చేపించేందుకు వేధింపులకు గురి చేయడం, ఇతర వేధింపుల పట్ల మానసికంగా కృంగిపోయే మహిళలకు, బాలికలకు రక్షణ కల్పించేందుకు సఖి వన్ స్టాఫ్ కేంద్రం కృషి చేస్తున్నదని తెలిపారు. సఖి కేంద్రంకు వచ్చిన మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్, న్యాయ, పోలీస్, వైద్య సాయం, తాత్కాలిక వసతి వంటివి సఖి కేంద్రం ద్వారా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆపద సమయంలో మహిళలు, బాలికలు 0870- 2452112, లేదా టోల్ ఫ్రీ నంబర్ 181కు ఫోన్ చేసి సాయం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, సఖి కేంద్రం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



దామెర: మండలంలోని పసరగొండ సర్పంచ్ మేడిపల్లి సాంబయ్యతో పాటు ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ ఉత్తమ సేవలు అందించినందుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డులను జిల్లా కలెక్టర్ ప్రదానం చేశారు. కాగా వారికి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, దళితబంధు మండల చైర్మన్ గరిగె కృష్ణమూర్తి, నాయకులు పున్నం సంపత్, దండు రాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటాం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

ఆత్మకూరు: తనపై నమ్మకంతో పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని గుడెప్పాడ్ ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వంగరి సమ్మయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రేమిడి బుచ్చిరెడ్డి, సర్పంచ్ బీరం శ్రీలతరామకృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, నాయకులు కాంతాల రవీందర్‌రెడ్డి, తేనీటి రాజారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల ఇన్‌చార్జ్‌గా రమేష్



మడికొండ: మన తెలంగాణ రాష్ట్ర సమాఖ్య పార్టీ ధర్మసాగర్ మండల ఇన్‌చార్జ్‌గా రాంపూర్ గ్రామానికి చెందిన కందుకూరి రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంగ వేణుగౌడ్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

దామెర: మండల డిప్యూటీ తహసీల్దార్‌గా ఎండీ ఖురేషి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహించిన ఆయన శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, ఆర్‌ఐ భాస్కర్‌రెడ్డి, సిబ్బంది అభినందించారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



సభ్యత్వాలతో డీటీఎఫ్ నాయకులు

దామెర: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి డీటీఎఫ్ కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర బాధ్యుడు సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సభ్యత్వ నమోదు, రాష్ట్ర విద్యా మహాసభల విరాళంసేకరణ, కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులకు డీటీఎఫ్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శులు సుదర్శన్, సీహెచ్ అశోక్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి కనకరాజు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

పరకాల: వేతన సవరణను వెంటనే చేపట్టి మధ్యంతర భృతిని ప్రకటించాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శనం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీటీఎఫ్ పరకాల మండల శాఖా ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని వెల్లంపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి వేతన సవరణ కమిషన్ గడువు ఏర్పాటు చేసి నివేదిక వచ్చేంత వరకూ మధ్యంతర భృతిని చెల్లించాలని డిమాండ్ చేశారు. మొదటి పీఆర్సీ ఆలస్యంగా ఇవ్వడంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు లక్షల రుపాయాలు నష్టపోయినట్లు తెలిపారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినఫలితం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి సీ.హెచ్ అశోక్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, మండల కన్వీనర్ అశోక్, మహేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షను జయప్రదం చేయాలి

ధర్మసాగర్: రాష్ట్ర ప్రభుత్వం 2018 ఎన్నికలకు ముందు ఇచ్చిన రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శనివారం నిర్వహింతలపెట్టిన నిరసన దీక్షను విజయవంతం చేయాలని ఆ సంఘం ఐక్య కార్యాచరణ కమిటీ మండల అధ్యక్షుడు తోకల జయపాల్‌రెడ్డి ప్రకటనలో పిలుపునిచ్చారు. ఉదయం 10.30 గంటలకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని రెడ్డిలు తరలిరావాలని కోరారు. హక్కుల సాధనకు ఐక్యంగా పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వరకూ పోరాటం చేయాలన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా రెడ్డీలందరూ కదలాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజా సంక్షేమానికి గండ్ర దంపతుల కృషి



సంక్షేమ పథకాలు వివరిస్తున్న నాయకులు

శాయంపేట : ప్రజల సంక్షేమానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిలు కృషి చేస్తున్నారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో ఇంటింటికీ సంక్షేమ ఫలాల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వం తొమ్మదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు. నియోజకవర్గాన్ని గండ్ర దంపతులు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి, ఎంపీటీసీలు మాచర్ల మంగమ్మ, వావిలాల వేణుగోపాలప్రసాద్, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నందం, ఆ పార్టీ మండల అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, నాయకులు రవీందర్, మల్లయ్య, సదయ్య, జిన్నా రాజేందర్, మామిడి అశోక్, ముల్క రమేష్, కోగిల కిరణ్, తిరుపతి, శంకరాచారి, సంతోష్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్‌పరం



బీఎస్ఎన్ఎల్ టవర్‌ను పరిశీలిస్తున్న వినోద్‌కుమార్

ఎల్కతుర్తి: ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తున్న మోదీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో బీఎస్ఎన్ఎల్ టవర్‌ను పరిశీలించి మాట్లాడారు. కేంద్రం నిర్ణయాల వల్ల దేశంలో లక్షల టవర్లు, బీఎస్ఎన్ఎల్ ఆఫీసులు నిరుపయోగంగా మారాయన్నారు. వీటిపై ప్రశ్నిస్తే దేశద్రోహి అనే ముద్ర వేసి, సీబీఐ, ఈడీ ఇన్‌కమ్‌టాక్స్‌ల పేరుతో బెదిరింపులు, దాడులు చేస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, జెడ్పీటీసీ వంగ రవీందర్ తదితరులు ఉన్నారు.

ఓట్లు పొందేందుకే గృహలక్ష్మి పథకం



సమావేశంలో మాట్లాడుతున్న బుచ్చిరెడ్డి

శాయంపేట : రానున్న ఎన్నికల్లో ఓట్లు పొందేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం తీసుకొచ్చిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు గడుస్తున్నా మండలంలో ఒక్క డబుల్‌బెడ్రూం ఇళ్లు నిర్మించలేదని అన్నారు. ప్రజల అభ్యున్నతి కోసమే పార్టీ మారానని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల్లో శిలాఫలకాలు వేసి నాలుగేళ్లు గడుస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యమని ఆరోపించారు. గృహలక్ష్మి ఇళ లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సర్వేల పేరుతో కాలయాపన చేసి ప్రజలను మభ్యపెట్టి రాబోయే ఎన్నికల్లో ఓట్లు దండుకోవడం కోసం గృహలక్ష్మి పథకాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చారని, ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వలీహైదర్, రాజ్‌కుమార్, భిక్షపతి, వీరన్న, సీను, శ్రీనివాస్, సుధాకర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న కేంద్రం



విలేకరులతో మాట్లాడుతున్న కర్రె భిక్షపతి

కమలాపూర్: జాతీయవాదం పేరితో కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చు పెడుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి ఆరోపించారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతోందని మండిపడ్డారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో కొనసాగుతోంటే రైతుల నడ్డీ విరిచే విధంగా మూడు నల్ల చట్టాలు తెచ్చిందని, రైతులు తీవ్రంగా వ్యతిరేకించడంతో వాటిని వెనక్కి తీసుకుందని గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో కోత విధించడంతో పేదలు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు, వృద్ధులకు పింఛన్లు, నిరుద్యోగ భృతి, పెరిగిన జనాభాకు అనుగుణంగా రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చి పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ధరణి పోర్టల్‌లో లోపాలను అరికడుతామని చెప్పి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. లౌకికవాదం, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలను చైతన్యం చేస్తూ శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి నకీర్త ఓదెలు, నాయకులు జేరుపోతుల లచ్చన్న, ఇసంపెల్లి శంకర్, నవాబ్, మహేందర్ పాల్గొన్నారు.

ప్రతీ గ్రామంలో ఇంకుడు గుంతలు నిర్మించాలి



ఇంకుడు గుంత పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కమలాపూర్: ప్రతి గ్రామంలో డ్రెయినేజీల చివరన ఇంకుడు గుంతలు నిర్మించాలని ఎంపీడీఓ పల్లవి సూచించారు. మండలంలోని ఉప్పల్‌లో రూ.90 వేల ఉపాధి హామీ నిధులతో బస్టాండ్ సమీపంలో డ్రెయినేజీ చివరన నిర్మించిన ఇంకుడు గుంతను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రెయినేజీల చివరన ఇంకుడు గుంతలు నిర్మించడం ద్వారా డ్రెయినేజీ ద్వారా వచ్చే మురుగునీరు ఇంకుడు గుంతల్లో ఫిల్టరై భూగర్భ జలాలు కలుషితం కాకుండా ఉంటాయన్నారు. అనంతరం మండలంలోని శ్రీరాములపల్లిలో పర్యటించి మొక్కలు నాటేందుకు చేపడుతున్న పనులను పరిశీలించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వజ్రోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అందులో అన్ని గ్రామ పంచాయతీల్లో కోటి మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందని తెలిపారు. అందులో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వెయ్యి మొక్కలు నాటాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈజీఎస్ ఏపీఓ రమేష్, ఈసీ కార్తీక్, టీఏ వెంకట్రాంరెడ్డి, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌కు వ్యతిరేక తీర్పు ఖాయం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పరకాల: రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి వ్యతిరేక తీర్పు వస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాట్కూరి దేవేందర్‌రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిపేందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలో ఊరూరా ప్రచార రథాన్ని నాగారం సర్పంచ్ కట్కూరి స్రవంతితో కలిసి శుక్రవారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన ప్రారంభించారు. కార్యకర్తలతో కలిసి దేవేందర్‌రెడ్డి దంపతులు బైక్ ర్యాలీ చేపట్టారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ విఫలమైందని ఆరోపించారు. ప్రజలు తిరిగి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, మాజీ ఎంపీపీ ఓంటేరు రాంమూర్తి, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత, డీసీసీ చేనేత సెల్ అధ్యక్షుడు దాసరి భిక్షపతి, మాజీ సర్పంచ్ బుర్ర రాజమౌళి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



రక్తదానం చేసిన యువకుడికి ప్రసంశపత్రం అందజేస్తున్న డాక్టర్ అరుణ్‌కుమార్

శాయంపేట : రక్తదానంతో మరో ప్రాణం నిలుస్తుందని, ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని పరకాల సీహెచ్‌సీ డాక్టర్ అరుణ్‌కుమార్ కోరారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెంబర్తి చంద్రమౌళి, సత్యనారాయణ (చంటి) ఇటీవల మృతి చెందగా వారి జ్ఞాపకార్థం గ్రామ యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. గ్రామంలోని యువకులు రక్తదానం చేసేందుకు తరలివచ్చారు. రక్తదాతలకు ప్రసంశపత్రాన్ని అందించారు.